క్లుప్తంగా

నేటి నుంచి ఎల్లమ్మతల్లి జాతర



ప్రత్యేక అలంకారంలో ఎల్లమ్మతల్లి

సుండుపల్లె: చెన్నంశెట్టి గ్రామంలో నూతనంగా వెలసిన ఎల్లమ్మతల్లి ఆలయంలో తిరునాల ఉత్సవాలు నేటి (శనివారం) నుంచి నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. నేటి ఉదయం శనివారం గణతి పూజ, అంకుకార్పణ మహా మంగళహారతి, తీర్థప్రసాదాలుఅందజేసి సాయంత్రం భజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అలాగే 23వ తేదీ ఆదివారం ఉదయం అమ్మవారికి మంగళహారతి ద్రవ్యాలతో అభిషేకం, పుట్టబంగారంతో పూజిస్తామని పేర్కొన్నారు. 24న సోమవారం అమ్మవారికి పూజా కార్యక్రమాలు, మహా మంగళహారతి నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను జయప్రదం చేయాలని గ్రామస్తులు కోరారు.

రేపు రక్తదాన శిబిరం

రాజంపేట టౌన్: పట్టణంలోని అమ్మవారిశాల ఎదురుగా ఉన్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏడీబీ శాఖలో ఆదివారం ఉదయం పది గంటల నుంచి రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు బ్యాంక్ యూనియన్ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా రీజనల్ మేనేజర్ మురళీనాయక్, స్టాఫ్ యూనియన్ నాయకులు ఎం.విరుపాక్షరాజు విచ్చేయనున్నట్లు తెలిపారు.శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

రైతు పక్షపాతి రంగారెడ్డి



రంగారెడ్డిని సన్మానిస్తున్న రైతులు

రామాపురం : రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి రైతు పక్షపాతి అని మండల రైతులు కొనియాడారు. శుక్రవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా వంగిమళ్ల రంగారెడ్డిని సన్మానించారు. వారు మాట్లాడుతూ ఆయనకు రైతుల కష్టసుఖాలు తెలుసని, రైతాంగ సమస్యలపై పోరాడారని తెలిపారు.

పాఠశాల సందర్శన



ఉపాధ్యాయులతో విద్యా ప్రవేష్ బృందం

రాయచోటి టౌన్ : బేతల్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను విద్యా ప్రవేష్ బృందం సందర్శించింది. శుక్రవారం ఎన్‌సీఈఆర్‌టీ (ఢిల్లీ)కి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీనరసింహా, రాయచోటి డైట్ ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, అధ్యాపకుడు అజయ్‌కుమార్‌తో కలసి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెరుగైనా విద్యా బోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండూరు మురళీ మోహన్ రాజు, బలరామరాజు, శివా నాయక్, విద్యా ప్రవేష్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గరుడ సేవ

పెనగలూరు (ఓబులవారిపల్లె): వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ముదిరాజ్ సంఘం ఉభయదాతలుగా గరుడ సేవ అత్యంత ఘనంగా నిర్వహించారు. హరికథా కాలక్షేపం అనంతరం ఈ గరుడసేవను నిర్వహించారు.

నేడు కల్యాణోత్సవం

వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రుక్మిణీ, సత్యభామ, గోపాలకృష్ణుడి కల్యాణం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జిలకర సుబ్బయ్య, గ్రామ పురోహితుడు చెంచు సుబ్బనరస్యయ్య తెలిపారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

చిట్వేలి: మండల పరిధిలోని కేఎస్ అగ్రహారంలో వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం మోహినీ తిరుక్కోలం, రాత్రి గరుడ సేవ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈనెల 26వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

మదనపల్లె సిటీ: పౌర్ణమి పురస్కరించుకుని శుక్రవారం మదనపల్లె వన్ డిపో నుంచి రెండు ప్రత్యేక బస్సులు తిరువణ్ణామలైకి వెళ్లాయి. భక్తుల కోసం రెండు ఆల్ట్రా డీలక్స్ బస్సులు నడిపారు. వచ్చే నెల 20న గిరి ప్రదక్షిణ కోసం అరుణాచలానికికు ప్రత్యేక బస్సులు నడుపుతామని డీఎం వెంకటరమణారెడ్డి తెలిపారు.

జీవన యోగం



రాజంపేట: అన్నమాచార్య యూనివర్సిటీలో..



సిద్దవటం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



చిన్నమండెం : చిన్నమండెం మోడల్ స్కూల్‌లో యోగాడే అక్షరాలతో యోగాసనాలు చేస్తున్న దృశ్యం

ఉరుకుల, పరుగుల జీవితం మానవాళి ఆరోగ్యానికి ముప్పుగా పరిణమిస్తోంది. సంపద పెరుగుతున్నా ఆరోగ్యం క్షీణిస్తోంది. చిన్న చిన్న సమస్యలకే కొందరు కుంగిపోతున్నారు. అటువంటి వారికి యోగా మహాభాగ్యం. శారీరక శ్రమ లేకపోవడం వలన నిద్రలేమి, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సమస్యలు, స్థూలకాయం, థైరాయిడ్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్నారు. వీటన్నింటికీ యోగా పరిష్కారం అనే భావన రోజురోజుకు పెరుగుతోంది. అందువల్ల అన్ని వయసుల వారు యోగాకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేడుకలు జరుపుకుంటున్నారు.

రాజంపేట టౌన్: యోగా సమాజానికి సంజీవనిలాంటిదని రాజంపేట, పుల్లంపేట మండలాల ఎంఈఓలు కొండూరు రఘునాథ్‌రాజు, జీ.చక్రధర్‌రాజు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని పిరమిడి ధ్యానమందిరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వీ.రమణరాజు ఆధ్వర్యంలో యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఎంఈఓలు మాట్లాడారు. విద్యార్థులు క్రమం తప్పకుండా నిత్యం ఒక గంట అయినా యోగా చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వీ.రమణరాజు, ఎం.ఆంజనేయులునాయుడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మల్లికార్జున, సుధాకర్‌రాజు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి యోగా

సిద్దవటం: యోగా చేయడం వలన మంచి ఆరోగ్యం చేకూరుతుందని సిద్దవటం జెడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు మాట్లాడుతూ యోగా అంటే ఒక శారీరక శ్రమ మాత్రమే కాదని శ్వాస, వ్యాయామాలు ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక రుగ్మతలు దూరం

గాలివీడు : యోగా సాధనతో శారీరక, మానసిక రుగ్మతలు దూరమవుతాయని ఎంఈఓ పిల్లి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలసి యోగాసనాలు వేశారు. ప్రధానోపాధ్యాయులు మోహిద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతో మానసిన ప్రశాంతత

రాయచోటి టౌన్ : యోగాతో మానసిన ప్రశాంతత లభిస్తుందని డాక్టర్ బయారెడ్డి, పాలిటెక్నికల్ కలాశాల ప్రిన్సిపాల్ శివశంకర్ విద్యార్థులకు తెలిపారు. శుక్రవారం యోగా దినోత్సవం సందర్భంగా రాయచోటి పాలిటెక్నికల్ కళాశాల ఆవరణంలో విద్యార్థులతో కలసి యోగాను నిర్వహించారు.

రామాపురంలో..

రామాపురం : యోగాసనాలు మానసిక, శారీర ఆరోగ్యానికి దోహదపడతాయని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలదేవి అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులచే యోగాసనాలు వేయించారు.

చిట్వేలి: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటామని ఐసీడీఎస్ చిట్వేలి ప్రాజెక్టు సీడీపీఓ రాజేశ్వరి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం చిట్వేలి ప్రాజెక్టు పరిధిలోని ఐసీడీఎస్ కేంద్రాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, పాల్గొన్నారు.

యోగాతో దేశానికి గుర్తింపు

లక్కిరెడ్డిపల్లి: లక్కిరెడ్డిపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సావాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు జగన్మోహిని మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అపూస్ జిల్లా మీడియా ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యోగా ఆవశ్యకతను తెలియచేస్తున్న ఎంఈఓ చక్రధర్‌రాజు



గాలివీడు : యోగాసనాలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న అధ్యాపకులు

జూనియర్ కళాశాలలో యోగా వేడుకలు

పుల్లంపేట: పుల్లంపేటలోని ఎస్‌బీవీడీ జూనియర్ కళాశాలలో ఎంఈఓ చక్రధర్, నాగతిరుమల రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాయని కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీరాజు తెలిపారు. ఎస్ఐ రఘురాం, యోగా మాస్టర్ చంద్రకుమార్, కంబాల శ్రీనివాసులు, రాంప్రసాద్ రెడ్డి, మనోహర్‌రెడ్డి, ప్రసాద్, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం

చిన్నమండెం : మండల వ్యాప్తంగా పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా గురువు శివప్రసాద్ యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకున్న వారికి మానసిక చైతన్యం పెరిగి చదువుపై ఆసక్తి పెరిగి జీవిత లక్ష్యాలను చేరుకుంటారని తెలిపారు.

యోగా జీవితంలో భాగం కావాలి

వీరబల్లి: విద్యార్థులు నిత్యజీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని వీరబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యకుమార్ తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని పిల్లలకు యోగా కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వేణుమాధవ్ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. అనంతరం వారు యోగా వలన నిత్యజీవితంలో కలిగే ఉపయోగాలు గురించి వివరించారు.

అన్నమాచార్య యూనివర్సిటీలో..

రాజంపేట: అన్నమాచార్య యూనివర్సిటీలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ నారాయణ, ఫార్మసీ వైస్ ప్రిన్సిపాల్ డా.ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో యోగాట్రైనర్ లక్ష్మీరాజు విద్యార్థులకు యోగ ప్రాధాన్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా.ఓబులపతి, ప్రదీప్‌కుమార్, డా.జయశంకర్, డా.విజయలక్ష్మి అధ్యాపకులు, పాల్గొన్నారు.

నందలూరు: నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో విస్డమ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ రాధ, యోగా గురువు అనీల్ కుమార్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయభాస్కర్ రావు, ఎస్ఐలు అబ్దుల్ మహ్మద్ జహీర్, రామ్మోహన్, సుధాకర్ పాల్గొన్నారు.

శ్రీ అన్నమాచార్య అకాడమీ పాఠశాలలో కరస్పాండెంట్ శివప్రసాద్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య బీజేపీ నాయకుడు సాయి లోకేష్, మాజీ జెడ్పీటీసీ శివరామరాజు, షబ్బీర్ అహ్మద్, డాక్టర్ హరిప్రసాద్, బాలాంజనేయులు పాల్గొన్నారు.

రాయచోటిలో..

రాయచోటి జగదాంబ సెంటర్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యోగా గురువులు తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాయచోటిలో పలువురు యోగా గురువులు యోగాసనాలు చేయించారు. అదే విధంగా రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్-1,2 విభాగాలు అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పిరమిడ్ సొసైటీ ప్రెసిడెంట్ సతీష్‌కుమార్, డాక్టర్ బయారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ హర్షలతా పంకజ్, విద్యార్థులకు యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

పెనగలూరు (ఓబులవారిపల్లె): యోగాతో మానసిక ఒత్తిడిని దూరం చేయవచ్చని పెనగలూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సహజబ్లెస్సీ, నాయుడువారిపల్లి, చక్రంపేట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులచే యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతో శారీరక, మానసిక వికాసం

లక్కిరెడ్డిపల్లి: యోగాతో శారీరక, మానసిక వికాసం సాకారం అవుతుందని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పట్నాయక్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక మోడల్ స్కూల్, శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కళాశాల, విశ్వభారతి హైస్కూల్, కేజీబీవీ గురుకుల పాఠశాల, ప్రైవేటు పాఠశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సోమశేఖర్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



చిట్వేలి: అంగన్‌వాడీ కేంద్రంలో యోగా చేస్తున్న దృశ్యం



లక్కిరెడ్డిపల్లి: బాలికల ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న దృశ్యం



రాజంపేట టౌన్: యోగా చేస్తున్న విద్యార్థినిలు



వీరబల్లి: యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు



నందలూరు: యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



లక్కిరెడ్డిపల్లి: ఏపీ మోడల్ స్కూల్‌లో ..



పెనగలూరు హైస్కూల్‌లో యోగా నిర్వహిస్తున్న విద్యార్థులు



రామాపురం : యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

దాడులను సమిష్టిగా ఎదుర్కొంటాం



కౌన్సిలర్ కొలిమి హరూన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి : రాయచోటి మున్సిపాలిటీలోని 4వ వార్డు కౌన్సిలర్ కొలిమి హరూన్‌బాషా కుటుంబాన్ని శుక్రవారం వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. బుధవారం అర్ధరాత్రి టీడీపీ కార్యకర్తలు హరూన్‌బాషా ఇంటిపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసి బైక్‌ను ధ్వంసం చేయడంపై శ్రీకాంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు అధికారులు కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి దాడులను వైఎస్సార్‌సీపీ తరపున సమిష్టిగా ఎదుర్కొంటామని హెచ్చరించారు.. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లాఖాన్, షబ్బీర్, రౌనక్, ఫయాజ్‌అహమ్మద్, అష్రఫ్, జీఎండీ ఇర్షాద్, బీసీ సెల్ విజయభాస్కర్, నవాజ్, అబుజర్, గౌస్‌ఖాన్, ఖలీల్, అజ్మత్, ఇనాముల్లా, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుడిపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి



మాట్లాడుతున్న గిరిజన సమాఖ్య, డీహెచ్‌పీయస్ నేతలు

రాయచోటి అర్బన్ : గిరిజనుడిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథనాయక్, డీహెచ్‌పీయస్ జిల్లా కార్యదర్శి సుధీర్‌కుమార్ డిమాండ్ చేశారు. పెద్దమండెం మండలం వడ్డెవంక తండాకు చెంది బుక్కేర వీంద్రనాయక్‌పై స్థానిక సర్పంచ్ భర్త యుగంధర్‌రెడ్డి, రమణారెడ్డి, దయారెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు దాడి చేశారన్నారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా.. నిందితులను అరెస్ట్ చేయలేదన్నారు. నిందితులను అరెస్ట్ చేయాలని, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వడ్డె వంక తాండాకు చెందిన పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

బస్ పాస్‌ను సద్వినియోగం చేసుకోండి

రాజంపేట: రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల పరిధిలోని విద్యార్థులు ఆర్టీసీ అందచేస్తున్న బస్‌పాసు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం రమణయ్య తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడుతో సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఒక అప్లికేషన్ తీసుకొని, ఆర్టీసీ కౌంటర్‌లో బస్సు పాస్ తీసుకోవాలన్నారు. 18 సంవత్సరాలలోపు బాలికలకు ఉచిత బస్సు పాసులు పొందవచ్చునన్నారు. 8 వతరగతి నుంచి కళాశాల వరకు విద్యార్థులకు రాయితీ పాసులు ఇస్తామని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

నిమ్మనపల్లె: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంఈఓలు పద్మావతి, నారాయణ అన్నారు. శుక్రవారం మండల స్థాయి అధికారుల బృందం 'నేను బడికి పోతా' కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ నిమ్మనపల్లెలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందితో పాటు అధికార యంత్రాంగం గ్రామాల్లో పర్యటించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలాజీరాజు, ఎంపీడీఓ షాలెట్, ఏపీఎం రజని పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వాల్మీకిపురం: స్థానిక డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ కల్పన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తులు పాఠశాలలో స్వీకరించబడుతాయని, దరఖాస్తు చేసుకోదలచిన వారు నేరుగా పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 27న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 7989128742, 8331823512, 9010223222లను సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి పాఠశాలల తనిఖీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

వీరబల్లి: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేయాలని ఎంపీడీఓ రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం సచివాలయాల్లో పనిచేస్తున్న ఎడ్యుకేషనల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ నేటి నుంచి పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని, అలాగే బాత్ రూములను పరిశీలించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీసాయి హైస్కూల్ ఆసకస్మిక తనిఖీ

సిద్దవటం: సిద్దవటంలోని శ్రీ సాయి హైస్కూల్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశామని ఎంఈఓ విలియం రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ప్రభుత్వ సెలవు దినాల్లో ప్రైవేటు విద్యా సంస్థలు మూసివేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 అరుణ, ఎంఆర్‌సీ సిబ్బంది, పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో హోమం



ఆలయ ఆవరణంలో హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

రాయచోటి టౌన్ : పాత రాయచోటిలో వెలసిన శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఆలయంలో మహాగణపతి హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు భక్తులతో కలసి హోమం నిర్వహించారు. అనంతరం ఆలయంలో అగస్త్యేశ్వరుడి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి పల్లకీలో ఉంచి ఊరేగించారు. అంతకు ముందుగా అగస్త్యేశ్వరుడికి అభిషేకాలు, పూజలు నిర్వహించి అందంగా అలంకరించి భక్తుల దర్శన ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

రాయచోటి టౌన్ : రాష్ట్రంలోని ఏపీ డీఎస్సీ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఏపీ డీఎస్సీ కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపు రెడ్డి విశ్వనాథరెడ్డి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఆరోగ్య శాఖలో 2002 డీఎస్సీ ద్వారా నియమించబడి, 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్‌లుగా పని చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభ 2023 ఏపీ రెగ్యులైజేషన్ ఆఫ్ సర్వీసెస్ ఆఫ్ కాంట్రక్టు ఎంప్లాయీస్ ఆక్టు (ఆక్ట్ 30ఆఫ్ 2023) ఉద్యోగులను సర్వీసులను రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వం త్వరగా స్పందించాలన్నారు.